News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :300 | ఖమ్మం | శనివారం, డిసెంబర్ 14, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## కోచ్ ఫ్యాక్టరీ బాధ్యత కేంద్రానిదే

- కాజీపేటలో ఏర్పాటు కావాలన్నది తెలంగాణ ప్రజల కల
- రూ.1,800 కోట్ల వెనుకబడిన జిల్లాల గ్రాంటునూ విడుదల చేయాలి
- కేంద్ర మంత్రులు అశ్వినీవైష్ణవ్, నిర్మలా సీతారామన్‌లకు సీఎం వినతి

తెలంగాణ ప్రజలు సుదీర్ఘ కాలంగా కోరుకుంటున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుతోపాటు వివిధ రైల్వే ప్రాజెక్టులను సాకారం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆ శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్‌కు విన్నవించారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 1,800 కోట్ల వెనుకబడిన జిల్లాల గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు. శుక్రవారం దిల్లీలో పార్టీ ఎంపీలతో కలిసి ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో 40 నిమిషాలపాటు, రైల్వేమంత్రి అశ్వినీవైష్ణవ్‌తో 1.15 గంటలపాటు సీఎం సమావేశమయ్యారు. గత రెండు రోజుల్లో మొత్తం ఐదుగురు కేంద్ర మంత్రులను కలిసి, రాష్ట్ర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. కాజీపేటలో ఇంటిగ్రేటెడ్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు అన్నది తెలంగాణవాసుల కలని, దాన్ని నెరవేర్చాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉందని రైల్వే మంత్రికి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంటులోని రైల్వేశాఖ కార్యాలయంలో కేంద్రమంత్రిని కలిసి వివిధ రైల్వే సమస్యలపై

వివరాలు 2లో..

# టాలీవుడ్ షేక్



## చంచల్ గూడ జైలుకు అల్లు అర్జున్

### ఏ11గా బన్నీ..14 రోజుల రిమాండ్

మోహన్ బాబుకు హైకోర్టులో చుక్కెదురు

ముందస్తు బెయిల్ కొట్టేసిన న్యాయస్థానం

వర్టికల్‌గా డివైడ్ అయిన రాజకీయ పార్టీలు

అల్లు అర్జున్‌కు బీజేపీ, బీఆర్ఎస్, వైసీపీ సపోర్ట్

చట్టం తన పని తాను చేసుకుపోతుందన్న కాంగ్రెస్

పోలీసుల వైఫల్యమేనంటున్న హరీశ్ రావు

వివరాలు 2లో..

## చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్

- హైకోర్టు తీర్పు కాపీలు జైలుకు చేరడంలో ఆలస్యం
- రాత్రంతా జైలులోనే అల్లు అర్జున్
- ఆర్డర్ కాపీలు జైలుకు చేరడంతో ష్యూరిటీ సమర్పించి విడుదలైన నటుడు



## చట్టం అందరికీ సమానం

- అల్లుఅర్జున్ హంగామా చేయకపోతే ఇంతదాకా వచ్చేదే కాదు
- కార్లోంచి బయటికి వచ్చి అభివాదం చేయడంతో తొక్కిసలాట జరిగిందన్న సీఎం
- కేసు పెట్టకపోతే మమ్మల్ని ప్రతి ఒక్కరూ అడిగేవారు
- 'ఆజ్‌తక్' చర్చావేదికలో రేవంత్‌రెడ్డి
- అల్లు అర్జున్ ఏమైనా భారత్-పాకిస్థాన్ బోర్డర్లో యుద్ధం చేశాడా?: రేవంత్ రెడ్డి



## నా తొలి ప్రసంగం కంటే బెటర్

### లోక్‌సభలో ప్రియాంక తొలిస్పీచ్‌పై రాహుల్

- నా తొలి ప్రసంగం కంటే బాగుంది: ప్రియాంకగాంధీ ప్రసంగంపై రాహుల్ గాంధీ ప్రశంస



- చాలా విషయాలపై ఆమె అద్భుతంగా మాట్లాడారన్న రాహుల్ గాంధీ
- ప్రతి విషయాన్ని సమగ్రంగా వివరించారని కితాబు
- విపక్షాల తరఫున రాజ్యాంగంపై చర్చను ప్రారంభించిన ప్రియాంక గాంధీ

వివరాలు 2లో..

## ఎస్సీ వర్గీకరణపై కమిటీ వేసిన ఏపీ సర్కారు

- ఎస్సీ ఉప వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ నియమించిన ఏపీ సర్కార్
- విశ్రాంత ఐపీఎస్ రాజీవ్ రంజన్ మిశ్రా నేతృత్వంలో ఏకసభ్య కమిషన్
- ఈ నెల 16 నుంచి 19 వరకు జిల్లాల్లో ఏకసభ్య కమిషన్ విచారణ

వివరాలు 2లో..

### తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం..

## కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

- ఫార్ములా ఈ-కారు రేసు నిర్వహణలో కేటీఆర్‌పై అవినీతి ఆరోపణలు
- మాజీ మంత్రిని విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గ్రీన్‌సిగ్నల్
- దీంతో ఆయనను విచారించేందుకు అవినీతి నిరోధక శాఖ సన్నద్ధం

వివరాలు 2లో..



### మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే...

## ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్

- ఉపాధ్యాయ సంఘాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ సమావేశం
- ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలు
- గత ప్రభుత్వంలో మాదిరిగా తమ వద్ద పరదాలు ఉండవన్న మంత్రి

ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాల సాధనే లక్ష్యంగా సంస్కరణలు అమలుచేయాలని నిర్ణయించామని, ఇప్పుడు అమలుచేయలేకపోతే రాబోయే పదేళ్లలో ప్రభుత్వ విద్యావ్యవస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే

వివరాలు 2లో..



### రేషన్ బియ్యం మాయం కేసు..

## అజ్ఞాతంలో పేర్ని నాని కుటుంబం

- నాని సొంత గోదాము నుంచి 185 టన్నుల రేషన్ బియ్యం మాయం
- కేసు నమోదైనప్పటి నుంచి కనిపించకుండా పోయిన నాని కుటుంబం
- గోదాము మేనేజర్ మానస్ తేజ కూడా అజ్ఞాతంలోనే
- అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలంటూ నాని భార్య బెయిలు పిటిషన్

వివరాలు 2లో..



## అల్లు అర్జున్ పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించలేదు

- సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్ అరెస్ట్
- అల్లు అర్జున్ డ్రెస్ మార్చుకునేందుకు కూడా సమయం ఇవ్వలేదని కథనాలు
- అల్లు అర్జున్ కు తగినంత సమయం ఇచ్చామన్న పోలీసులు
- ఆయన బయటికి వచ్చాకే అదుపులోకి తీసుకున్నామన్న డీసీపీ

వివరాలు 2లో..



## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

- దక్షిణ అండమాన్ సముద్రంగా మీదుగా ఉపరితల ఆవర్తనం
- ఇది మరింత బలపడి అల్పపీడనంగా మారుతుందన్న ఏపీఎస్డీఎంఏ
- ఈ నెల 16, 17 తేదీల్లో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో వర్షాలు

వివరాలు 2లో..



## చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది

- విజయవాడలో విజన్-2047 డాక్యుమెంట్ ఆవిష్కరణ
- హాజరైన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- చంద్రబాబు నాయకత్వ సామర్థ్యం అమోఘం అని కితాబు

వివరాలు 2లో..



విజయవాడలో స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెం ట్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. విజన్ డాక్యుమెంట్ పై సంతకం చేసిన అనంతరం పవన్ ప్రసంగించారు. రాష్ట్రాన్ని ముందుకు నడిపించే ఈ స్వర్ణాంధ్ర

### తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని

## నిరూపితమైంది

### అల్లు అర్జున్ అరెస్ట్‌పై కిషన్ రెడ్డి వ్యాఖ్య

- అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యం.. అసమంజసమన్న కిషన్ రెడ్డి
- శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలన్న కిషన్ రెడ్డి
- వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్న కేంద్రమంత్రి

వివరాలు 2లో..



# ఒక్కరోజే టాలీవుడ్ షేక్..

ఇద్దరు ప్రముఖ నటులు ఇవాళ వార్తల్లో నిలిచారు. బన్నీ అరెస్టు దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తిస్తోంది. ట్విట్టర్ లో ట్రెండింగ్ అవుతోంది. ఇదిలా ఉండగా ఇటీవల కుటుంబ వివాదం నేపథ్యంలో మీడియా ప్రతినిధిపై దాడి చేసిన సీనియర్ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో రిజెక్ట్ అయ్యింది. దీంతో ఆయనను ఏ క్షణమైనా పోలీసులు అరెస్టు చేసే అవకాశం ఉంది. ఇవాళ ఉదయం ఆయన కోసం పహాడీ షరీఫ్ పోలీసులు ఫిలింనగర్, జల్ పల్లి నివాసాలకు వచ్చారు.

తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలన్న మోహన్ బాబు పిటిషన్ ను కొట్టేయడంతో ఆయనను పోలీసులు అరెస్టు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా ఈ వివాదంలోకి పొలిటికల్ లీడర్లు ఎంట్రీ ఇచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్, వైసీపీ అల్లు అర్జున్ కు మద్దతుగా నిలిచాయి. చట్టం అందరికీ సమానమేనని, తన పని తాను చేసుకుపోతుందని కాంగ్రెస్ చెబుతోంది. అల్లు అర్జున్ ను అరెస్టు చేసిన పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. కట్టుదిట్టమైన భద్రత మధ్య ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. నాంపల్లి కోర్టులో హాజరు పర్చగా కోర్టు 14 రోజుల పాటు జ్యుడిషియల్ రిమాండ్ విధించింది. బన్నీ అరెస్టుపై బీఆర్ఎస్ నాయకులు ఫైర్ అవుతున్నారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు స్పందిస్తూ.. 'జాతీయ అవార్డు పొందిన ఒక నటుడిని అరెస్టు చేసిన తీరు పాలకుల అభద్రతా భావానికి నిదర్శనం.' అని ట్వీట్లు చేశారు. అల్లు అర్జున్‌ను సాధారణ నేరస్థుడిలా చూడటం సరికాదని పేర్కొన్నారు. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా బన్నీ అరెస్టును తప్పు పట్టాడు 'కాంగ్రెస్ ప్రభుత్వం ఆత్మపరిశీలన చేసుకోవాలి. అల్లు అర్జున్‌కి గౌరవం ఇవ్వాలి. నేరస్తుడిగా ట్రీట్ చేయడం కరెక్ట్ కాదు.' అని పేర్కొన్నారు. 'భారతీయ సినిమాకు ప్రపంచ గుర్తింపు తెచ్చిన నటుడి గౌరవం ఇవ్వాలి. సంధ్య టాకీస్ వద్ద జనాలను కంట్రోల్ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందింది. 'అని కేంద్ర మంత్రి బండి సంజయ్ ట్వీట్ చేశాడు. రాజకీయ నాయకులు ఒక న్యాయం.. నటులకు ఒక న్యాయమా..? బన్నీ అరెస్టు అన్యాయమని, ఈ విషయమై తాను హైకోర్టును ఆశ్రయిస్తానని కేఏ పాల్ అన్నారు. గోదావరి పుష్కరాల్లో తొక్కిసలాట జరిగి 29 మంది చనిపోతే , అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ను ఎందుకు అరెస్ట్ చేయలేదు అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు రాలు లక్ష్మీపార్వతి కూడా ఈ అంశంపై స్పందించారు. ఇది చంద్రబాబు నాయడు కుట్ర అని పేర్కొన్నారు.

**చట్టం అందరికీ సమానం**

ఢిల్లీ పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆజ్ తక్ చానల్ కార్యక్రమంలో అల్లు అర్జున్ అరెస్ట్ పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. సినిమా అనేది వ్యాపారం, డబ్బు పెడతారు.... డబ్బులు సంపాదించుకుంటారు... రియల్ ఎస్టేట్ లో చూడడం లేదా...! అల్లు అర్జున్ కూడా అంతే! అల్లు అర్జున్ ఏమైనా భారత్-పాకిస్థాన్ సరిహద్దుల్లో యుద్ధం చేశాడా? అంటూ వ్యాఖ్యానించారు. అల్లు అర్జున్ తనకు చిన్నప్పటి నుంచి తెలుసని, తాను కూడా అల్లు అర్జున్ కు తెలుసని రేవంత్ రెడ్డి తెలిపారు. అల్లు అర్జున్ కుటుంబం కూడా తనకు తెలుసని వివరించారు. అల్లు అర్జున్ మామయ్య చిరంజీవి కాంగ్రెస్ నేత... అల్లు అర్జున్ కు పిల్లనిచ్చిన మామ చంద్రశేఖర్ రెడ్డి కాంగ్రెస్ నాయకుడే... నాకు బంధువు కూడా... ఆ లెక్కన అల్లు అర్జున్ భార్య మా ఇంటి ఆడపడుచే అవుతుంది అని వ్యాఖ్యానించారు.

కానీ, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం కేసు పెట్టకపోతే... ఉద్దేశపూర్వకంగానే వదిలేశారంటారని, నటుడు కాబట్టే కేసు పెట్టలేదంటారని వెల్లడించారు. ఈ కేసులో తన జోక్యం ఏమీ లేదని, పోలీసులు వాళ్ల పని వాళ్లు చేసుకుంటారని అన్నారు. ఆ రోజున బెనిఫిట్ షోకు పర్మిషన్ ఇచ్చింది తామేనని... రూ.300 టికెట్ ను రూ.1300 చేసుకునేలా అనుమతి కూడా ఇచ్చామని అన్నారు. కానీ అల్లు అర్జున్ సినిమా చూసి వెళ్లిపోకుండా కార్లోంచి బయటికి వచ్చి అందరికీ అభివాదం చేశాడని, దాంతో అక్కడ తొక్కిసలాట జరిగిందని చెప్పారు. అందుకే అల్లు అర్జున్ ఈ కేసులో ఏ11 గా పేర్కొన్నామని... ఈ కేసులో ఏ1, ఏ2లు వేరే వాళ్లు ఉన్నారని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అల్లు అర్జున్ కారణంగా ఒక తల్లి మరణించింది... ఆమె బిడ్డ కోమాలో ఉన్నాడు... రేపు ఆ బిడ్డ నా తల్లి ఏదని అడిగితే ఏమని సమాధానం చెప్పాలి? అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు అల్లు అర్జున్ అరెస్ట్ అయ్యాడంటూ ఎవరైనా అనుమతి తీసుకోకుండా నిరసన తెలిపితే వాళ్లను కూడా అరెస్ట్ చేస్తామని హెచ్చరించారు.

# కోచ్ ఫ్యాక్టరీ బాధ్యత కేంద్రానిదే

- మొదటి పేజి తరువాయి

వినతిపత్రం సమర్పించారు. “కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రాష్ట్ర పునర్విభజన చట్టంలో పేర్కొన్నారు. కేంద్రం దానికి బదులు పీరియాడికల్ ఓవర్ హాలింగ్ (పీవోహెచ్) వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించింది. ఆ తర్వాతా కోచ్ ఫ్యాక్టరీ కోసం నేను లేఖ రాశా” అని సీఎం చెప్పారు. వికారాబాద్-కృష్ణాల మధ్య పూర్తిగా కేంద్రం నిధులతోనే నూతన రైలుమార్గం నిర్మించాలి. ఇది సాకారమైతే దక్షిణ తెలంగాణలో వెనుకబడిన పరిగి, కొడంగల్, చిట్లపల్లె, టేకల్‌కోడ్, రావులపల్లి, మాటూరు, దౌల్తాబాద్, దామరగిద్ద, నారాయణపేట, మక్తల్‌లు ప్రగతిబాట పడతాయి. తాండూరులోని సిమెంట్, గ్రానైట్ తదితర పరిశ్రమల అభివృద్ధికి అవకాశం లభిస్తుంది.

కల్వకుర్తి-మాచర్ల రైలు మార్గం మంజూరు చేయాలి. కల్వకుర్తి నుంచి వంగూరు, కందుకూరు, దేవరకొండ, చలకుర్తి, తిరుమలగిరి మీదుగా మాచర్ల వరకు మేం ప్రతిపాదిస్తున్న ఈ మార్గం ప్రతిపాదిత గద్వాల-డోర్నకల్ మార్గంతోపాటు ఇప్పటికే ఉన్న మాచర్ల మార్గాలను అనుసంధానిస్తుంది. దీనివల్ల సిమెంట్ పరిశ్రమలతోపాటు అటవీ ఉత్పత్తుల విక్రయానికి ప్రయోజనం కలుగుతుంది. సికింద్రాబాద్, గుంటూరు, డోన్ సెక్షన్ల మధ్య అనుసంధానం ఏర్పడి శ్రీశైలం వెళ్లే భక్తుల ప్రయాణం సులభమవుతుంది.

డోర్నకల్-మిర్యాలగూడ (పాపటపల్లి-జాన్‌పహాడ్), డోర్నకల్-గద్వాల ప్రతిపాదిత రైలు మార్గాలను పునఃపరిశీలించాలి. ఈ మార్గాలు ఖమ్మం జిల్లాలోని సారవంతమైన భూములు, చక్కెర, గ్రానైట్ పరిశ్రమలు, సైబీరియన్ వలస పక్షుల కేంద్రం, భారతదేశంలోని అతి పెద్ద బౌద్ధ స్తూపం, పాలేరు రిక్రియేషన్ ప్రాంతాల మీదుగా వెళ్తాయి. పాలేరు శాసనసభ నియోజకవర్గంలో భూముల ధరలు భారీగా ఉన్నాయి. వాటి సేకరణ రైల్వేకు భారంగా మారుతుంది. అందుకే ఆ ప్రతిపాదిత మార్గాలను డోర్నకల్ నుంచి వెన్నారం మన్నెగూడెం-అబ్బాయిపాలెం-మరిపెడ మీదుగా మోతె వరకు మార్చాలి” అని అశ్వినీవైష్ణవ్‌కు రేవంత్ సూచించారు.

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌తో సమావేశమైన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రంలో ఎంపీలు కడియం కావ్య, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, బలరాంనాయక్, మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

**నాలుగేళ్లుగా ఆ నిధులే ఇవ్వడం లేదు**

పార్లమెంటులోని ఆర్థికశాఖ కార్యాలయంలో ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌ను కలిసిన రేవంత్‌రెడ్డి తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు పెండింగ్‌లో ఉన్న రూ.1,800 కోట్ల గ్రాంటును వెంటనే విడుదల చేయాలని వినతిపత్రం సమర్పించారు. “పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలోని తొమ్మిది జిల్లాలకు ఏటా రూ.450 కోట్ల చొప్పున గ్రాంటు ఇవ్వాలి. ఇది 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు కలిపి మొత్తం రూ.1,800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి.

విదేశీ ఆర్థిక సహాయంతో చేపట్టిన ప్రాజెక్టులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణల మధ్య రుణాలను పంచే సమయంలో తెలంగాణ నుంచి రూ.2,547.07 కోట్ల రికవరీకి కేంద్రం ఏకపక్షంగా ఆదేశాలు ఇచ్చింది. ఇదే విషయంపై మరోసారి
సమీక్షించి సరైన నిర్ణయం తీసుకోవాలి.

రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్‌లోని హైకోర్టు, రాజ్‌భవన్, లోకాయుక్త, మానవ హక్కుల సంఘం, జ్యుడిషియల్ అకాడమీ సహా ఇతర ఉమ్మడి సంస్థల విభజన పూర్తయ్యేవరకు వాటి నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వమే రూ.703.43 కోట్లు ఖర్చు పెట్టింది. అందులో ఏపీ వాటా రూ.408.49 కోట్లను చెల్లించాల్సి ఉంది.

కేంద్ర ప్రాయోజిత పథకాలకు సంబంధించిన నిధులన్నింటిని 2014-15 సంవత్సరంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌కే కేటాయించారు. వాటిలోని రూ.495.20 కోట్లు ఏపీ నుంచి తెలంగాణకు సర్దుబాటు చేయాల్సి ఉంది. వీటిని వడ్డీతోసహా మాకు చెల్లించేలా కేంద్రం ఉత్తర్వులు ఇవ్వాలి” అని నిర్మలాసీతారామన్‌కు రేవంత్‌రెడ్డి విన్నవించారు. సీఎం వెంట ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లు రవి, బలరాంనాయక్, ఎం.అనిల్‌కుమార్ యాదవ్, కడియం కావ్య, రామసహాయం రఘురాంరెడ్డి, కుందూరు రఘువీర్, గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎంపీ వి.హనుమంతరావు, మాజీ మంత్రి షబ్బీర్‌అలీ ఉన్నారు.

# చంద్రబాబుకు ఇదంతా అవసరమా అనిపిస్తుంది

- మొదటి పేజి తరువాయి

విజన్-2047 డాక్యుమెంట్ విడుదల కార్యక్రమంలో భాగస్వామం కావడం తనకెంతో ఆనందం కలిగిస్తోందని పవన్ అన్నారు. యువకుడిగా ఉన్నప్పుడు ఎంతో సాధించాలని ఉండేదని, చాలా నేర్చుకోవాలనిపించేదని తెలిపారు. ఒక పది ఇరవై ఏళ్ల తర్వాత నువ్వు ఎలా ఉండాలనేది ముందుగా రాసిపెట్టుకోవాలని ఓ పుస్తకంలో చూశానని పవన్ వెల్లడించారు. ఒక పెద్ద నటుడ్ని అవ్వాలనో, బిజినెస్ మేన్ అవ్వాలనో, డాక్టర్ అవ్వాలనో రాసుకున్నప్పుడు చాలా హాస్యాస్పదంగా అనిపిస్తుంది... కానీ అది ఒక దిక్సూచి అని పేర్కొన్నారు. “చంద్రబాబు విజన్-2020 అన్నప్పుడు మాదాపూర్ లో మేం చూసింది రాళ్లు గుట్టలే. కానీ చంద్రబాబు సైబర్ సిటీని చూశారు. తాజ్ మహల్ నిర్మాణానికి రాళ్లెత్తిన కూలీలు గుర్తు లేకపోవచ్చు కానీ... ఆ నిర్మాణం గుర్తుండిపోతుంది. అలాంటిదే సైబర్ సిటీ కూడా. ఈ రోజున ఇన్ని లక్షల మందికి ఉపాధి కల్పిస్తోన్న సైబర్ సిటీకి రూపకర్త చంద్రబాబే. ఇవాళ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరిస్తున్నప్పుడు మనసుకు చాలా తృప్తిగా అనిపించింది. కోట్ల మంది ప్రజలకు బలం ఇవ్వడానికి, ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇది బాటలు పరుస్తుంది. వ్యక్తి వ్యవస్థను నిర్మిస్తే... ఆ తర్వాత వ్యవస్థ వ్యక్తులను తయారుచేస్తుంది. చంద్రబాబు సుదీర్ఘ అనుభవం, నాయకత్వ సామర్థ్యం అమోఘమైనవి. నిద్రాహారాలు లేకుండా ఆయన పడే తపన చూస్తుంటే... ఆయనకు ఇదంతా అవసరమా అని చాలామందికి అనిపిస్తుంటుంది. ఓవైపు నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న పార్టీని నడిపించాలి... పార్టీ వ్యక్తుల్లో ఆశలు ఉంటాయి... వాటిని పరిగణనలోకి తీసుకోవాలి... మరోవైపు తన కుటుంబాన్నే కాకుండా ఐదు కోట్ల మంది ప్రజలు తన కుటుంబంలా చూసుకోవాలి... వారి అవసరాలు తీర్చాలి... ఇంకో వైపు రాజకీయ ప్రత్యర్థులు చేసే దాడులు తట్టుకోవాలి... ఇవన్నీ ఎదుర్కొంటూ నిలబడడం చంద్రబాబు ప్రత్యేకత. ప్రధాని నరేంద్ర మోదీ వికసిత భారత్ గురించి ఆలోచిస్తుంటారు... దాన్లో విజన్-2047 కూడా ఓ అంతర్భాగం. ఒక వ్యక్తి కంటే కల... కోట్లాది మంది కలగంటే అది ఒక పరిపూర్ణ సంకల్పం... అదే మన స్వర్ణాంధ్ర విజన్-2047” అని పవన్ కల్యాణ్ వివరించారు.

# మౌలిక వసతులు హార్డ్ వేర్ అయితే... ఉపాధ్యాయులు సాఫ్ట్ వేర్

- మొదటి పేజి తరువాయి

ప్రమాదం ఉందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. జీవో. 117 రద్దు నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, 100 రోజుల ప్రణాళిక, ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు తదితర అంశాలపై ఉపాధ్యాయ సంఘాలతో లోకేశ్ శుక్రవారం నాడు ఉండవల్లి నివాసంలో 4 గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు.

“రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడ్డాక గత ఆరు నెలలుగా లెర్నింగ్ అవుట్ కమ్స్ పై దృష్టి సారించాం. ఇందులో భాగంగా పాఠశాల విద్య ఉన్నతాధికారులు ప్రతివారం ఉపాధ్యాయ సంఘాలతో సమస్యలపై నిరంతరం చర్చలు జరుపుతున్నారు. గత ప్రభుత్వంలో మాదిరిగా మావద్ద పరదాలు ఉండవు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలంతా ప్రజలకు అందుబాటులో ఉంటారు. సంస్కరణల అమలులో కొన్ని పొరపాట్లు జరిగితే సంబంధిత నిర్ణయాలను వెనక్కి తీసుకోవడానికి వెనకాడం. అపార్ ఐడి నమోదు 70 శాతం పూర్తయ్యాక కొన్ని సమస్యలు మా దృష్టికి వచ్చాయి. వాటి పరిష్కారం కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించాం.

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల సంఖ్య ప్రతి ఏటా తగ్గుతూ వస్తోంది. డ్రాపవుట్స్ కూడా పెరుగుతున్న నేపథ్యంలో ఇప్పుడు సంస్కరణలు అమలుచేయడం అనివార్యం. ముఖ్యంగా ముస్లిం కుటుంబాల్లో
ఈ సమస్య అధికంగా ఉంది. ఫలితాల విషయంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు స్కూళ్లతో పోటీపడాలి. ఇందులో భాగంగా ఇటీవల మెగా పీటీఎంను విజయవంతంగా నిర్వహించాం. ఫలితాల మెరుగుదలకు ప్రభుత్వం, ఉపాధ్యాయులతోపాటు తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలన్నదే మా ఉద్దేశం. ఇందుకు అనుగుణంగా విధివిధానాలు రూపొందిస్తున్నాం.

ఎస్సీ, ఎస్టీ కాలనీల్లోని ప్రాథమిక పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనలమేరకు బాలల్లో నైతిక విలువలు, మహిళలను గౌరవించేలా పాఠ్యాంశాలు రూపొందిస్తాం.

విధినిర్వహణలో మృతిచెందిన ఉపాధ్యాయుల కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాలు చేపడతాం. ఉపాధ్యాయులపై అనవసరమైన యాప్ ల భారం తగ్గించాం. ఇంకా అమలులో ఉన్న నాన్ అకడమికమ్ యాప్ ల బాధ్యతను తొలగించే అంశాన్ని పరిశీలిస్తాం. మౌలిక సదుపాయాలు హార్డ్ వేర్ అయితే టీచర్లు సాఫ్ట్ వేర్ లాంటి వారు. రాబోయే అయిదేళ్లలో ఆంధ్ర మోడల్ ఎడ్యుకేషన్ మా లక్ష్యం. ఉపాధ్యాయుల సహకారంతోనే అది సాధ్యం” అని లోకేశ్ వివరించారు.

**పదోన్నతులకు అవకాశం కల్పించండి**

సమావేశంలో ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ... 20ఏళ్లు సర్వీసు పూర్తిచేసిన సెకండరీ టీచర్ కేవలం స్కూల్ అసిస్టెంట్, హెచ్ ఎం పదోన్నతితోనే ఆగిపోతున్నారు, లెక్చరర్లు, డివైఇఓ వంటి ప్రమోషన్లు కల్పించే అంశాన్ని పరిశీలించాలని కోరారు. ఇటీవల నిర్వహించిన డివైఈఓ పోస్టుల భర్తీకి సంబంధించిన సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ఆకస్మిక తనిఖీల్లో ఉపాధ్యాయుల తొలి తప్పిదానికే తీవ్రమైన చర్యలు అమలుచేస్తున్నారని, ఈ విషయంలో పట్టువిడుపుతో వ్యవహరించాలని సూచించారు. 100రోజుల ప్రణాళికలో ఆదివారాలను మినహాయించాలని విన్నవించారు.

## అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నా..

టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ అరెస్ట్ విషయంలో పోలీసులు వ్యవహరిం చిన తీరు సరికాదంటూ విమర్శలు వస్తున్నాయి. అల్లు అర్జున్ కు దుస్తులు మార్చుకునే సమయం కూడా ఇవ్వకుండా పోలీసులు ఇబ్బంది పెట్టారం టూ కథనాలు వచ్చాయి. దీనిపై హైదరాబాద్
బాధకార విషయం అయినప్పటికీ, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ అల్లు అర్జున్ బాధ్యతగా నడుచుకున్న విషయాన్ని జగన్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. “హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ఒక మహిళ ప్రాణాలు కోల్పోవడం వల్ల ఆ కుటుంబానికి జరిగిన నష్టం తీర్చలేనిది. ఈ ఘటనపై అల్లు అర్జున్ విచారం వ్యక్తం చేసి, ఆ కుటుంబానికి అండగా ఉంటానంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించారు. అటువంటి అతన్ని ఈ ఘటనకు నేరుగా బాధ్యుడ్ని చేయడం ఎంతవరకు సమంజసం? తొక్కిసలాట ఘటనలో తన ప్రమేయం లేకపోయినా అర్జున్‌పై క్రిమినల్ కేసులు బనాయించి, అరెస్టు చేయడం సమ్మతం కాదు. అల్లు అర్జున్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాను..” అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. మరోవైపు, ఈ కేసులో నాంపల్లి కోర్టు.. అల్లు అర్జున్‌కు 14 రోజుల రిమాండ్ విధించింది. దాంతో, పోలీసులు అతన్ని చంచల్ గూడ జైలుకు తరలిస్తున్నారు.

## తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం..

## కేటీఆర్‌పై విచారణకు గవర్నర్ ఆమోదం

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటు చేసుకోనుంది. ఫార్ములా ఈ-కారు రేసులో అవినీతి ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను విచారించేందుకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. దీంతో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆయనను విచారించేందుకు సన్నద్ధం అవుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ వేదికగా గతేడాది ఫిబ్రవరిలో
ఫార్ములా ఈ-కారు రేస్ జరిగిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఫార్ములా ఈ-కారు రేసు నిధుల కేటాయింపులలో భారీ అవినీతి జరిగినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ సంస్థ ఏసీబీకి ఫిర్యాదు చేసింది. దీంతో ఈ కేసులో ఇప్పటికే ఉన్న ఇద్దరు పురపాలక శాఖ అధికారులతో పాటు అప్పట్లో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి
శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు చేసేందుకు అనుమతి ఇవ్వాలని ఏసీబీ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై స్పందించిన ప్రభుత్వం ఇద్దరు అధికారులపై విచారణకు అనుమతించింది. అలాగే ప్రజాప్రతినిధిగా ఉన్న కేటీఆర్‌పై కేసు నమోదు కోసం అనుమతి ఇవ్వాలని గవర్నర్‌ను కోరింది. దీనిపై న్యాయ సలహా మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ కేటీఆర్‌ను విచారించేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

బంగాళాఖాతంలో కొన్ని రోజుల కిందట ఏర్పడిన తీవ్ర అల్పపీడనం క్రమంగా బలహీనపడింది. ఇదిలా ఉంటే, బంగాళా ఖాతంలో ఎల్లుండి (డిసెంబరు 15) మరో అల్పపీడనం ఏర్పడనుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ
(ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. దక్షిణ అండమాన్ సముద్రం మీదుగా రేపటికి ఉపరితల ఆవర్తనం విస్తరించే అవకాశం ఉందని, ఇది ఎల్లుండికి అల్పపీడనంగా బలపడుతుందని వివరించింది. ఇది అల్పపీడనంగా మారాక, తదుపరి 48 గంటల్లో పశ్చిమ-వాయవ్య దిశగా పయనిస్తూ తమిళనాడు తీరానికి చేరువగా వస్తుందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 16న నెల్లూరు, ప్రకాశం, రాయలసీమ జిల్లాల్లో కొన్నిచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ నెల 17న కోస్తా, రాయలసీమలో చాలా చోట్ల మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. వర్షాల నేపథ్యంలో, రైతులు వ్యవసాయ పనుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్డీఎంఏ సూచించింది.

## చంచల్‌గూడ జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్

సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట కేసులో అరెస్ట్ అయిన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ కొద్దిసేపటి క్రితం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో నిన్న మధ్యాహ్నం అరెస్ట్ అయిన ఆయనకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఆ తర్వాత కాసేపటికే రూ. 50 వేల పూచీకత్తుతో హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిలు మంజూరు చేసింది.
అయితే, కోర్టు ఆర్డర్ కాపీ జైలుకు చేరడం ఆలస్యం కావడంతో అల్లు అర్జున్ రాతంత్రా జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఆర్డర్ కాపీలు రాగానే, అప్పటికే ఆయన న్యాయవాదులు సిద్ధం చేసి ఉంచిన ష్యూరిటీ బాండ్లను సమర్పించారు. లాంఛనాలన్నీ పూర్తయ్యాక అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. పుష్ప-2 ప్రీమియర్స్ సందర్భంగా హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో ఉన్న సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన ఆమె కుమారుడిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదు కాగా, నిన్న ఆయన నివాసానికి వెళ్లిన పోలీసులు అరెస్ట్ చేశారు.

## తెలంగాణలో సినిమా వాళ్లను టార్గెట్ చేస్తున్నారని నిరూపితమైంది

తెలంగాణ రాష్ట్రంలో సినీ తారలను ఉద్దేశపూర్వకంగా టార్గెట్ చేస్తున్నారనేది అల్లు అర్జున్ అరెస్ట్ ద్వారా మరోసారి నిరూపితమైందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్‌పై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ అరెస్ట్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని, అసమంజసమైనదని విమర్శించారు. సంధ్య థియేటర్ ప్రీమియర్ షోకు సంబంధించి నిర్వాహకులు ముందుగానే అధికారులకు సమాచారం ఇచ్చినట్లుగా చెబుతున్నారని, కాబట్టి ఈ అరెస్ట్ ఉద్దేశపూర్వకమేనని అర్థమవుతోందన్నారు. శాంతిభద్రతల అంశం పోలీసులు చూసుకోవాలని, కానీ దానిని పక్కన పెట్టి ఒకరిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. అల్లు అర్జున్ అరెస్టును, పాలకుల అధికార దుర్వినియోగాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. రాష్ట్రంలోని సినీ నటులను టార్గెట్ చేస్తున్నారనడానికి ఈ అరెస్ట్ నిదర్శనమన్నారు. కాగా, సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను చిక్కడపల్లి పోలీసులు ఈ మధ్యాహ్నం అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టులో ప్రవేశపెట్టగా, 14 రోజుల రిమాండ్ విధించింది. మరోవైపు, హైకోర్టులో అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ వచ్చింది. ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించిన తర్వాత బెయిల్ వచ్చింది.

## రేషన్ బియ్యం మాయం కేసు.. అజ్ఞాతంలో పేర్ని నాని కుటుంబం

వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. సొంత గోదాము నుంచి 185 టన్నుల రేషన్ బియ్యం మాయమైన కేసులో తమ చుట్టూ ఉచ్చు బిగుస్తుండటంతో అరెస్ట్ తప్పదని భావించిన నాని, ఆయన భార్య జయసుధ ఇద్దరూ అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలిసింది. రేషన్ బియ్యం మాయం కావడంపై కేసు నమోదు కాగానే నాని కుటుంబంతోపాటు గోదాము మేనేజర్ మానస్‌తేజ కూడా కనిపించడం లేదు. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ జయసుధ నిన్న మచిలీపట్నం జిల్లా కోర్టులో ముందస్తు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. మరోవైపు, పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు నిన్న కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడి హోదాలో నాని నేతృత్వం వహించాల్సి ఉండగా ఆయన కానీ, ఆయన కుమారుడు పేర్ని కిట్టు కానీ కనిపించకపోవడంతో అజ్ఞాతం వార్తలకు మరింత బలం చేకూరింది. కాగా, బియ్యం మాయం వ్యవహారంపై పౌరసరఫరాలశాఖ అధికారులు సమగ్ర విచారణ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే

● సర్వే ను పరిశీలించిన తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్



**డిసెంబర్ 13, (సీ కే న్యూస్) చేగుంట :** మెదక్ జిల్లా చేగుంట మండల పరిదిలోని చందాయిపేట గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే శరవేగంగా కొనసాగుతుందని గ్రామ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ తెలిపారు. శుక్రవారం చందాయిపేటలో ఇందిరమ్మ గ్రామ కార్యదర్శి రాధా తో కలిసి ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండ్ల సర్వేను పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత అధికారులను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. గ్రామం లో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తించాలన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్, కార్యదర్శి రాధా,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొజామిల్, గ్రామ సినియర్ నాయకులు బైండ్ల శివరాజయ్యా, బాసరాజు, దండు మహేష్, సాయిబాబా, ఎరుకల రాజు, ఎరుకల బిక్షపతి, మహేష్ తదితరులు పాల్గొన్నారు..

## 'జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్'కు ఎన్నికైన విజేతల ను అభినందించిన "ఎమ్మెల్యే తెల్లం"



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**భద్రాచలం ప్రముఖ 4 ట్యూన్ జిమ్ నిర్వాహుకుల సమన్వయం తో "ఇండియన్ పవర్ లిఫ్టింగ్ ఫెడరేషన్" వారి సారధ్యంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ క్రీడా పోటీల లో అత్యున్నత ప్రతిభ కనబరచి జాతీయ స్థాయిలో ఎన్నికవడంతో పాటుగా బంగారు పతకాలు సాధించిన భద్రాచలం 4 ట్యూన్ ఫిట్నెస్ క్లబ్'నందు శిక్షణ పొందిన అభ్యర్థులను ప్రత్యేకంగా అభినందించి ఆత్మీయ శుభాకాంక్షలు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు తెల్లం వెంకటరావు.

ఈ కార్యక్రమంలో 4 ట్యూన్ ఫిట్నెస్ క్లబ్ భద్రాచలం నిర్వహుకు లు, స్థానిక మండల నాయకులు, ప్రముఖులు, అలాగే పతకాలు సాధించిన రామ్ మోహన్ రావు, ఉత్తేజ్, సిద్ధూ మరియు కోచ్ ప్రతినిధులు మిథున్ పి జె , శరత్, వేణు, రాహుల్, పవన్-పండు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్- 2 అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ కీలక సూచనలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**

పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే (ఉదయం 9 గంటల 30 నిమిషాలకు, మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాలకు) పరీక్ష కేంద్రాల గేట్లు మూసివేత..

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు.

పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు.

డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు.

పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు.

పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు.

పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్ధగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదుb పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

● రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ), డిసెంబర్ 13,**జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఓటరు నమోదు పై ప్రత్యేక దృష్టి సాధించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా పర్యటనలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు మొదట జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఐడిఓసి కార్యాలయం లో ఎన్నికల విభాగం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశం లో సీఈఓ మాట్లాడుతూ జిల్లాలో నూరు శాతం ఓటరు నమోదు కార్యక్రమాన్ని తప్పనిసరిగా చేయాలని సూచించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. దివ్యాంగులు, ట్రాంజెండర్లను గుర్తించి నేరుగా అధికారులే వెళ్లి ఓటు కోసం దరఖాస్తుకు అవగాహన కల్పించాలన్నారు. అలాంటి దరఖాస్తులను ఈనెల 25 లోపు పరిష్కరించు కోవాలని అధికారులను ఆదేశించారు. బిఎల్వోలు ప్రతీ రికార్డును అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. వివిధ రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ సలహాలు సూచనలను తీసుకోవాలని చెప్పారు. బిఎల్వో వ్యవస్థను మరింత ప్రతిష్టపరిచేలా చూడాలని తాసిల్దార్లకు సూచించారు. ఎమ్మెల్సీ ఓటర్ నమోదును మరింత చురుగ్గా నిర్వహించాలని ఉపాధ్యాయులు, పట్టభద్రులు ఇతర ప్రాంతాల్లో ఉంటే పరిశీలన చేసి వారికి అవగాహన కల్పించాలని సీఈవో చెప్పారు. ఓటరు నమోదుతో పాటు సవరణల్లో భాగంగా మార్పులు, చేర్పులు, ఓటరు గుర్తింపు కార్డుల జారీ వంటివి ఎప్పటికప్పుడు చేపడుతూ ప్రజలకు సహకరించాలని అధికారులకు ఆదేశించారు. ఓటరు నమోదు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని, ఓటరు నమోదు ప్రక్రియ, సవరణల వంటి వాటిపై ఎప్పటికప్పుడు గ్రామాలు, పట్టణాల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ జిల్లాలోని ఐదు నియోజకవర్గాల వారీగా పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల వివరాలు, గతంలో ఓటరు నమోదు కోసం జిల్లాలో చేపట్టిన కార్యక్రమాలు, ప్రస్తుతం చేపడుతున్న అంశాలను సీఈఓ వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాలకు చెందిన తహసిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు....

## మధ్యాహ్నం భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి-సిఐటియు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 13,**

పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందిస్తూ అప్పుల పాలవుతున్న మధ్యాహ్నా భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎం ఈ ఓ తోట మల్ల రమకి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మధ్యాహ్నా భోజన కార్మికులకు పదివేల రూపాయల వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టి అధికారం చేపట్టాక దానిని విస్మరిస్తున్నారు అని విమర్శించారు. అదేవిధంగా కోడుగుడ్డు ధర మార్కెట్లో ఏడు రూపాయలు పలుకుతుంటే ప్రభుత్వం ?5 చెల్లిస్తుందని ఆ డబ్బులు కూడా సమయానికి ఇయ్యక 8 నెలలుగా పెండింగ్లో పెడుతుందని విమర్శించారు. కార్మికుల పస్తులు ఉంటూ పిల్లలకు వండి పెట్టాలా అని ఈ సందర్భంగా నాగరాజు ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారులు స్పందించి మధ్యాహ్నా భోజన కార్మిక సమస్యలు పరిష్కరించ కపోతే సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మిడ్ డే మీల్స్ నాయకురాలు పిలక శివ కుమారి సిఐటియు నాయకులు అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పోలింగ్ బూత్ స్థాయిలో బీజేపీని బలోపేతం చేస్తాం.

● జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**కుంజా ధర్మా నివాసం వద్ద భద్రాచలం మండల బిజెపి అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగిన భద్రాచలం నియోజకవర్గస్థాయి బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశంలో నూతనంగా ఎన్నికైన పోలింగ్ బూత్ అధ్యక్షులను పూలమాలలతో సత్కరించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ మాట్లాడుతూ కేవలం సంవత్సర కాలంలోనే మన తెలంగాణ లో ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం తన నిరంకుశత్వ, నియంతృత్వ విధానాలతో తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నదని, అలానే గత బి ఆర్ ఎస్ పార్టీని కూడా నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరని, కావునా రానున్నది బిజెపి ప్రభుత్వ మేనని, అందుకు ఇప్పటి నుంచే బిజెపి కార్యకర్తలు పోలింగ్ బూత్ స్థాయి నుండి పార్టీ అభివృద్ధికి కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు.

అదేవిధంగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ అంతర్గత ఎన్నికల రిటర్నింగ్ అధికారి భరత్ గౌడ్ మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడి పని చేసే కార్యకర్తల ను ఎల్లప్పుడూ పార్టీ గుర్తించి వారికి అండగా ఉంటుందని, కేవలం కార్యకర్తల కృషి వలనే కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రాగలి గామని, అలానే తెలంగాణ రాష్ట్రంలో కూడా అధికారంలోకి రావాలంటే మనం ఇప్పటి నుంచే పోలింగ్ బూత్ స్థాయి నుంచి పార్టీని పటిష్ట పరుస్తూ, అందరం కలిసి సమన్వయం తో పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, కొత్తగా ఎన్నికైన పోలింగ్ బూత్ అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా సభ్యత్ ఇంచార్జ్ రాజేష్, బిజెపి జిల్లా క్రియాశీలక సభ్యత్వం ఇంచార్జ్ కొదమసింహం పాండురంగ చార్యులు, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, సీనియర్ నాయకులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు చెల్లుబోయిన వెంకన్న, ముత్యాల శ్రీనివాస్, ట్రిపుల్ఎక్స్ చక్రవర్తి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పీసీ కేశవ్, ఓబీసీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ దేవరపల్లి వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చ మండల అధ్యక్షులు పేరం ఉపేందర్, మండల ఉపాధ్యక్షులు అల్లాడ వెంకట సుబ్బారావు, సూరత్ సుదర్శన్, గడ్డం శ్రీహరి, యువ మోర్చ మండల అధ్యక్షులు అన్నెం సాయి లక్ష్మణ్, యువ మోర్చ జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, మండల కార్యదర్శిలు వనమా వెంకన్న, తలసాని శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవిపల్లి కారుకొండ రామవరంలో ఘనంగా అయ్యప్పస్వామి పడిపుజా మహొత్సవం.

● పూజల్లో పాల్గొన్న రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, టి సి ఎం ఎస్ ఛైర్మన్ కొత్వాల.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం పరిధిలోని కారుకొండ రామవరంలి గ్రామంలో గురువారం రాత్రి అయ్యప్ప స్వాములు, గ్రామస్థులు ఘనంగా అయ్యప్పస్వామి పడిపుజా మహొత్సవం కార్యక్రమం నిర్వహించారు. గురు స్వాములు అయ్యప్పస్వామి భక్తిగీతాలు ఆలపించారు, భజనలు చేశారు. గ్రామస్థులతో పాటు కొత్తగూడెం పట్టణం, ఎదురు గడ్డ, హేమచంద్రా పురం, సీతారాంపురం, బొమ్మన పల్లి, అనిశెట్టిపల్లి గ్రామాల నుండి అయ్యప్ప దీక్షాపరులు హాజరయ్యారు.



పూజల్లో పాల్గొన్న కొత్వాల అయ్యప్ప స్వామి పడిపుజా మహొత్సవంలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కారుకొండ రామవరం గ్రామస్థులు కంకిపాటి సతీష్, మిరియాల వెంకన్న, ఏనుగుల వెంగళరావు, గుండ్ల రవి, ఏనుగుల పవన్, పాల్వంచ కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, కందుకూరి రాము, దారా చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## 35 వ వార్డు లో అంగన్వాడి భవనం ప్రారంభం

● ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్,టిడిపి ఇన్చార్జి సీతంరాజు సుధాకర్, కార్పొరేటర్ విల్లూరి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 13 :** తెలుగుదేశం నియోజకవర్గం 35 వ వార్డు పరిధిలో జీవీఎంసీ అభివృద్ధి నిధులతో కలుపాకలు అంగన్వాడి భవనం ప్రారంభం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విశాఖ దక్షిణ నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి మరియు ఎన్టీఆర్ వైద్య సేవ కమిటీ చైర్మన్ సీతంరాజు సుధాకర్ 35 వ వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి నూతన అంగన్వాడి భవనాన్ని ప్రారంభించడం జరిగినది కార్యక్రమంలో 35వ టిడిపి వార్డ్ ప్రెసిడెంట్ బుచ్చా రాము లంక త్రినాథ్ కుటమి నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగినది.

### యస్.డి.వి అజీజ్ కథలు పుస్తకావిష్కరణ



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 13 :** విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో కర్నూలుకు చెందిన యస్.డి.వి అజీజ్ రచించిన కథా సంపుటి అజీజ్ కథలు పుస్తకావిష్కరణ జరిగింది అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి ఉప్పల అప్పల రాజు అధ్యక్షత వహించారు. యు.యస్.ఎ కు చెందిన ప్రసిద్ధ సాహితీ వేత్త తటవర్తి త్రినాథ నాగేశ్వరరావు కథా సంపుటిని ఆవిష్కరించారు యస్ హనుమంతరావు కథలను సమీక్షించారు అనంతరం కథా సాహిత్యం పై విభిన్న కొనాలో చర్చ జరిగింది డాక్ట. డి వి సూర్య రావు. ఆచార్య. వి. సిమ్మన్న. మేడ మస్తాన్ రెడ్డి. శిరెల సన్యాసి రావు. అడపా రామకృష్ణ. వి. నాంచారయ్య. బసు పోతన చర్చలో పాలొగొన్నారు ప్రసిద్ధి తీరు తేన్నులు వివరిచ్చారు.

### క్యాన్సర్ బాధితులానికి వసుధ చేయూత.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13:** క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూత నందించింది. పినపాక మండలం జానంపేటకు చెందిన దాట్ల ఉషారాణి



క్యాన్సర్ తో బాధపడుతుండగా ఆర్థిక సహకారం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాస రాజును ను సంప్రదించారు. ఈ క్రమంలో ఈ విషయాన్ని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ నేపథ్యంలో బాధిత మహిళ కుమార్తె నీలిమకు రూ. పదివేల విలువైన చెక్కును భద్రాచలంలో క్షత్రియ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు, భద్రాద్రి దేవస్థానం విశ్రాంత కార్యనిర్వహణాధికారి వేగేశ్న రామకృష్ణంరాజు అందించారు. ఆర్థిక సహాయం అందించిన ఆ వసుధ ఫౌండేషన్ కు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## కష్టంతో నష్టాన్ని నివారించిన సింగరేణి రెస్క్యూ బృందం, కే పి యు జి ఉద్యోగుల శ్రమ అభినందనీయం

- సింగరేణి ఎస్ సి, ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు ప్రశంస
- మణుగూరు కొండాపురం భూగర్భగనిని సందర్శించిన
- సింగరేణి ఎస్ సి ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 13,కష్టంతో నష్టాన్ని నివారించిన సింగరేణి రెస్క్యూ టీం, కొండాపురం భూగర్భకాని ఉద్యోగుల శ్రమ అభినందనీయమని సింగరేణి ఎస్ సి,ఎస్ టి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు ప్రశంసల వర్షం కురిపించారు. మణుగూరు కొండాపురం భూగర్భ గనిలోకి నాలుగు రోజుల క్రితం అనూహ్యంగా నీరు చేరుకుందన్న విషయాన్ని తెలుసుకున్న ఆయన సింగరేణి అధికారుల అనుమతితో తమ సంఘం సభ్యులతో కలిసి వ్యక్తిగత రక్షణ పరికరాలు ధరించి శుక్రవారం నాడు కొండాపురం భూగర్భగనిని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ గనుల్లో ప్రకృతి వైపరీత్యం ప్రభావం మరియు విపత్తులు సాధారణమేనని సరైన ప్రణాళికతో సింగరేణి రెస్క్యూ టీం సహకారంతో యుద్ధ ప్రాతిపదికన వాటి తీవ్రతను తగ్గించుకోవటంలో కొండాపురం భూగర్భగని అధికారులు కార్మికులు విజయం సాధించారని అన్నారు. నాలుగు రోజుల క్రితం మణుగూరు ఏరియా కొండాపురం గని లో అనూహ్యంగా నీరు చేరటంతో గని ప్రాజెక్ట్ అధికారి పి వీరభద్రరావు,మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు నేతృత్వంలో పరిస్థితి అంచనా వేసి గని ఉద్యోగుల సహకారంతో ప్రకారం అక్కడ రెస్క్యూ టీమ్ సభ్యులు, ఉద్యోగుల సహకారంతో బాహుబలి పంపులతో గనిలోకి చేరుకున్న నీటిని బయటకు పంపించే విషయంలో అధికారుల సూపర్వైజర్ల కార్మికుల కాంట్రాక్ట్ కార్మికుల సమిష్టి కృషి అభినందనీయం అన్నారు. అనంతరం గనిలో జరుగుతున్న పనులను కూడాతెలుసుకోవటం జరిగిందన్నారు. సింగరేణి సి ఎం డి ఎన్ బలరాం (ఐఆర్ఎస్) గారి సలహాలు. జి వెంకటేశ్వర రెడ్డి డైరెక్టర్ పా మరియు పి పి గారి మరియు డి సత్యనారాయణ డైరెక్టర్ ఈ అండ్ ఎం సూచనలు మరియు ఆపరేషన్స్ ఏరియా జిఎం దుర్గం రాంచందర్ మేనేజర్ గారి తోడ్పాటుతో ఎప్పుడు కప్పుడు వారి సలహాలు తీసుకొని గని లో ఆధునిక మోటర్ పంపులను అమర్చి వచ్చిన నీటిని తోడి ఎప్పటికి కప్పుడు బయటకు పంపటంతో నీటిమట్టం పూర్తిగా తగ్గుముఖం పట్టిందని వీలైనంత త్వరగా గనిలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి పునరుద్ధరణ ప్రక్రియ కొనసాగుతుందని మేనేజర్ బైరెడ్డి వెంకటేశ్వర్లు తమకు వివరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గని అధికారులకు ఉద్యోగులకు ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీసు ఎస్ సి,ఎస్ టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కోశాధికారి జిమ్మిడిమల్లేష్ , ఉపాధ్యక్షులు శనిగరపు కుమార్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లలో లోటుపాట్లు లేకుండా చర్యలు చేబట్టండి.

- జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 13, మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ సంబందిత అధికారులతో కలిసి పివి కాలనీ భద్రాద్రి స్టేడియం లో ఈ నెల 23వ తేదీన జరుగునున్న సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ భద్రాద్రి స్టేడియంలో సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల.ను ఆసాంతం పరిశీలించాక ఆయా విభాగాల అధికారులతో మాట్లాడుతూ డిసెంబర్ 23వ తేదీన జరుగనున్న సింగరేణి దినోత్సవ వేడుకలకు భారీ యెత్తున సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక పురజనులు అధిక సంఖ్యలో రావటం ఆనవాయితీగా కొనసాగుతుంది కాబట్టి వారికి ఎలాంటి అసౌకర్యం, ఇబ్బంది కలుగకుండా తగినన్ని కుర్చీలు వెయ్యడం, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చెయ్యడం ప్రధాన వేదికను కళాత్మకంగా సుందరికరించడం, గ్రౌండ్ మొత్తం సరిపడా లైటింగ్ ఏర్పాటు చెయ్యడంలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్త పడటంతో పాటు అధిక సంఖ్యలో విచ్చేసి మహిళల రక్షణ నిమిత్తం సరిపడ సెక్యూరిటీని ఏర్పాట్లు చేయాలి. వేడుకలు ఆసాంతం ప్రశాంతంగా, విజయవంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని సూచించారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఇతర ప్రాంతాల నుండి వచ్చే కళాకారులు మరియు స్థానిక సింగరేణి ఉద్యోగ కళాకారులచే అందరినీ అలరించేలా చక్కని సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసే వివిధ రకాల స్టాల్స్ పెట్టుకునే వ్యాపారస్తులు రుచి సుచికరమైన పదార్థాలు అందించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించేలా నిబంధనలు విధించాలని అధికారులకు సూచించడమైనది. సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు మరియు పురజనులు అధిక సంఖ్యలో పాల్గొనేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించడం ద్వారా ఈ వేడుకలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనెలా తగు చర్యలు చేబట్టి సింగరేణి దినోత్సవ వేడుకలను జయప్రదం చేయవలసినదిగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ కోరినారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఎస్ఓటు జిఎం డి శ్యామ్ సుందర్ , ఏజిఎం (సివిల్) డి. వెంకటేశ్వర్లు , ఏరియా ఇంజినీర్ ఆర్.శ్రీనివాస్ , డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ , ఎస్ఈ (ఈ, ఎం) ఏరియా వర్క్ షాప్ ఎన్ మధుసూదన్ , కోటన్ బాబు , ఏరియా సెక్యూరిటీ అధికారి కే. శ్రీనివాస్ , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ , వి. రామేశ్వర రావు, ఈఈ (సివిల్) డి.వి.ఎస్.ఎన్ ప్రవీణ్ కుమార్, అస్సిస్టెంట్ స్పోర్ట్స్ సుపర్వైజర్ జాన్ వెస్లీ, తదితరులు పాల్గొన్నారు.

# 47 ఏళ్లుగా అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నా..

- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట.
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,నా రాజకీయ జీవితంలో 47 ఏళ్లుగా దమ్మపేట, అశ్వరావుపేట ప్రాంతాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశానని, ఆది నుంచి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ఎజెండాగా ముందుకు సాగుతున్నానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలో అల్లిపల్లి గ్రామంలో రూ. 20 లక్షలతో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ భవనం, రూ. 29 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రహదారితో పాటు కల్వర్టు నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం అల్లిపల్లి గ్రామంలో గ్రామస్తులు స్వయంగా నిర్మించుకున్న ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన మంత్రి అక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ నా రాజకీయ జీవితంలో ఎన్నో పదవులను కట్టబెట్టిన సొంత మండలం దమ్మపేట అభివృద్ధి కోసం ఆది నుంచి కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు. దమ్మపేట, అశ్వరావుపేట ప్రజల ఆశీర్వాదం వల్లనే ఈరోజు అన్ని ప్రభుత్వాల్లో మంత్రిగా కొనసాగే భాగ్యం కలిగిందన్నారు. ఇక్కడి రైతులు పామాయిల్ రంగంలో రాణిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని గుర్తు చేశారు. ఈ ప్రాంతాల అభివృద్ధిని చూసి పక్క రాష్ట్ర ప్రజలు సైతం మెచ్చుకుంటున్నారని, దమ్మపేట ను ఆ రోజుల్లోనే ఆదర్శంగా తీర్చిదిద్దామని స్వయంగా ఎన్టీ రామారావు అభినందించారని చెప్పారు.

ఈ ప్రాంతంలో అన్ని వర్గాల ప్రజలు నివసిస్తున్నారని గిరిజనుల భూముల్లో గిరిజనలే వ్యవసాయం చేసుకోవాలని, గిరిజనేతరులు సాగు చేయడానికి వీలులేదని అన్నారు. ఇక్కడ రైతులు ఎవరి భూముల్లో వారే సాగు చేసుకుంటున్నారని వాటికి హక్కు కల్పించాల్సిన అవసరం అధికారులకు ఉందన్నారు. దశాబ్దాలుగా రాజకీయ రంగంలో కష్టపడి పని చేస్తూ ప్రజలకు కావలసిన తాగునీరు, రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులను కల్పించి వారి అవసరాలను తీర్చానని మంత్రి అన్నారు. ఈ ప్రాంతాల అభివృద్ధి కోసం మరిన్ని నిధులను తీసుకువచ్చి ప్రతి మారుమూల గ్రామానికి రహదారి సౌకర్యాన్ని కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఆయన అన్నారు.....

అనంతరం అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి లో భాగంగా రైతులకు అవసరమై నటువంటి గ్రావెల్ రోడ్లు, మెటల్ రోడ్లు వేయడానికి గాను సుమారు 25 కోట్ల 66 లక్షల 48 వేల 375 రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. మంజూరు అయిన పనులు అన్నిటిని మార్చి నెల లోపల పూర్తి చేయాలన్నారు. ఇంకా ఎవరైనా రైతులు తమ పొలాలకు వెళ్ళ పొలం బాట అవసరమైనచో సంబంధిత ఎంపీడీవో కార్యాలయం లేదా పంచాయతీ కార్యాలయాల్లో లిఖితపూర్వకంగా దరఖాస్తు చేయాలని తెలిపారు. ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో నాగలక్ష్మి ,కొత్తగూడెం ఆర్డీవో మధు, పంచాయతీ రాజ్ కాశయ్య,ఆలపాటి ప్రసాద్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీర్ల ఐలయ్య గారు సానుకూల స్పందన



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆత్మకూర్ నుండి చిన్న గూడెం వెళ్లే (బావుల వాళ్ళు) బిక్కేరు వాగుల మధ్యలో నిరంతరం నీరు నిల్వ ఉండడం వల్ల అక్కడి నుంచి కాలినడకన మరియు ద్విచక్ర వాహనల పై వెళ్లే వాళ్ళు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అక్కడి రైతులు,ప్రయాణికులు మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగానీ మల్లేశం గారి సమక్షంలో గత కొద్ది రోజుల క్రితం మండల కేంద్రానికి విచ్చేసిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారికీ వారు వినతి పత్రం అందజేయడం జరిగింది (మొరిలు వేసి కాంక్రీట్ బెడ్ కోసం) దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ఈ రోజు %రాజు% గారిని పంపించడం జరిగింది వారు నివేదిక వేసి అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్,వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు రైతులు పాశం అనంత రెడ్డి,నరేష్ రెడ్డి, తొండల యాదయ్య,కందారపు వీరస్వామి,లోడి నర్సయ్య, మల్గ శ్రీశైలం,కోరే కేతమ్మ తొండల అనిల్ తదితరులు పాల్గొన్నారు..

## పికేఓసి 4 లో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,

మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే మల్టి డిపార్ట్మెంట్ బృందం మణుగూరు ఏరియా వ్యాప్తంగా ఈనెల 9వ తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమల లో భాగంగా శుక్రవారం మల్టి డిపార్ట్మెంట్ బృందం తనిఖీ బృందం మణుగూరు ఏరియా పి కే ఓ సి - 4 ఉపరితల గని సందర్శించి ఉద్యోగుల కు, అధికారులకు మన సంస్థ, మన గని, మన బాధ్యత అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

ఈ అవగాహన కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారి పి కే ఓ సియ టి.లక్ష్మీపతి గౌడ్ మణుగూరు ప్రసంగిస్తూ... అంకితభావం, సమిష్టి కృషితో నాణ్యత, రక్షణతో కూడిన ఉత్పత్తి కై పాటు పడుతూ ఇతర ప్రభుత్వ -ప్రైవేటు సంస్థలకు ఆదర్శముగా నిలుద్దామని, అందుకు సింగరేణి సంస్థ ఉద్యోగుల%శీ%దరూ కూడా అంకిత భావంతో తమ విధులను నిర్వర్తించాలని తెలియజేశారు. ఇప్పటికే పికేఓసీ -%×ు% లో అధికారులు, కార్మికులు అనే తేడాలు లేకుండా సమిష్టి కృషితో ఉత్పత్తి లక్ష్యాలను చేరుకున్నారు. అలాగే మున్ముందు కూడా ఏరియా లక్ష్యాలను సాధించడం లో తన వంతు పాత్ర పోషిస్తూ 2024-25 సంవత్సరం లో వార్షిక ఉత్పత్తి లక్ష్యమైన 72 మిలియన్ టన్నులను సమిష్టి కృషితో సాధించాలన్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రక్షణతో సాధించడానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచిస్తూ కంపెనీ ముందున్న సవాళ్ళు మరియు ఏరియా ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా తదితర అంశాల పై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా కూలంకషంగా వివరించారు. మణుగూరు ఏరియా ఏప్రిల్, 2024 నుండి డిసెంబర్, 2024 వరకు బొగ్గు ఉత్పత్తి, రవాణా మరియు ఓబిఅ వెలికితీత వివరాలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం, మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగ్ కన్వీనియర్ డి శ్యామ్ సుందర్ , ఏరియా ఇంజినీర్ ఆర్ .శ్రీనివాస్ , డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్ , డిజిఎం (ఐఈడిం)కే వెంకట్ రావు , డిజిఎం(ఫైనాన్స్) ఎం. అనురాధా, ఏఐటియూ సి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, సీనియర్ పర్సనల్ అధికారి ఓంకార్ బాపు , ఎస్ఈ(ఐఈడి ) శ్రీనివాస్, మేనేజ్మెంట్ ట్రైనీ (పర్సనల్) ఎస్. చంద్ర కిరణ్ , బి. వంశీ కృష్ణ, ఇతర అధికారులు మరియు ఓసి-4 ఉద్యోగులు పాల్గొన్నారు.

## సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావిస్తా : కూనంనేని**

సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం : విద్యాశాఖలో సమగ్ర శిక్షా అభియాన్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను -వెంటనే పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు డిమాండ్ చేశారు. ప్రభుత్వం అంగీకరించిన న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి జాప్యమెందుకని ఆయన ప్రశ్నించారు. కలెక్టరేట్ వద్ద ఆందోళన చేస్తున్న సిఆర్పి ఎంఐఎస్ కో ఆర్డినేటర్లు సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులకు కూనంనేని సాంబశివరావు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మహిళా ఉపాధ్యాయులకు -వర్తించే అన్ని సెలవులను కస్తూర్బా బాలికల విద్యాలయంలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులకు -వర్తింపజేయాలని బోధన, బోధనేతర సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు వారం రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించక పోవడం శోచనీయమన్నారు. ఉద్యోగులతో చర్చించి -సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కూనంనేని సూచించారు సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా బాలిక -విద్యాలయాల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బంది సమస్యలపై శాసనసభలో ప్రస్తావిస్తానని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని సాంబశివరావు హామీ ఇచ్చారు. సమగ్ర శిక్షా అభియాన్, కస్తూర్బా ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు మాజీ ఎంఎల్సి పూల రవీందర్, పిఆర్టియు నాయకులు యలమద్ది -వెంకటేశ్వరరావు (వైవి) మద్దతు పలికారు. వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగమల్లేశ్వరరావు, కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో రైతులకు సంకెళ్లు సిగ్గుచేటు

- బానోతు భద్రు నాయక్



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం డిసెంబర్ 13 : ప్రజా ప్రభుత్వమని చాటుకుంటున్న కాంగ్రెస్ పార్టీ పాలనలో రైతులకు సంకెళ్లు వేయడం సిగ్గుచేటని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోతు బద్రు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయం లో ఖమ్మం జిల్లాలో రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన పై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ నేడు తన పాలనలో ఇటువంటి ఘటనలకు ఆస్కారం ఇవ్వటం ఓటు వేసి గెలిపించిన ప్రజలకు అవమాన కరమన్నారు. ఈ విషయంలో కొంతమంది పోలీసులను సస్పెండ్ చేయడం , ముఖ్యమంత్రి దీనిని ఖండించడం సరిపోద్దన్నారు. మరోసారి ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మీ నేతృత్వంలో ఐటిసి పి ఎస్ పి డి యూనిట్ మరింతగా అభివృద్ధి చెందాలి.

- కార్మిక శ్రేయస్సు ఇనుమడించాలి.
- రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నర్, భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి చైర్మన్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 13,రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా తాజా మాజీ గవర్నర్ మరియు భద్రాద్రి ప్రాంత పరిరక్షణ సమితి అధ్యక్షులు డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి సారపాక ఐటిసి నూతన యూనిట్ హెడ్గా బాధ్యతలు స్వీకరించిన శైలేంద్ర సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపి రాములవారి శాలువా కప్పి సన్మానించారు.

శైలేంద్ర సింగ్ నేతృత్వంలో ఐటిసి పిఎస్పిడీ యూనిట్ మరింతగా అభివృద్ధి చెందాలని, కార్మిక శ్రేయస్సు ఇనుమడించాలనీ డా.బూసిరెడ్డి ఆకాంక్షించారు. స్థానికులుగా తమ సంపూర్ణ సహాయ సహకారాలు కంపెనీకి ఎల్లవేళలా అందిస్తామని డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి వెల్లడించారు

06 CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
శనివారం | తెలంగాణ
14 డిసెంబర్ 2024
cknews@gmail.com
GENERAL NEWS
Follow: @cknews

# సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇంటి నిర్మాణ నమూనా పూర్తి

- రాష్ట్రంలో 580 ఇందిరమ్మ ఇళ్ల మోడల్ హౌస్ నిర్మిస్తున్నాం
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పురోగతి వివరాలు యాప్ లో నమోదు
- డిసెంబర్ చివరి వరకు ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుదారుల వివరాల సేకరణ పూర్తి
- రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించడమే లక్ష్యం
- కూసుమంచి పర్యటనలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి :** రాబోయే సంక్రాంతి నాటికి కూసుమంచి మండలంలో మోడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి అవుతుందని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కూసుమంచి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో రూ. 5 లక్షల రూపాయల అంచనా విలువతో చేపట్టనున్న ఇందిరమ్మ ఇళ్లు మోడల్ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచిన నేపథ్యంలో ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్, రాజధాని హైదరాబాద్ లో ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నామని, ఇందులో భాగంగా రాబోయే నాలుగు సంవత్సరాలలో పేదవాడి సొంతింటి కల నెరవేర్చే దిశగా ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం నెరవేర్చేందుకు డిసెంబర్ 5న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా యాప్ ప్రారంభించుకున్నామని అన్నారు.

ప్రభుత్వం ఏర్పడగానే చేపట్టిన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 80 లక్షల మంది ఇందిరమ్మ ఇండ్ల పథకం కోసం దరఖాస్తు చేసుకున్నారని, వీటిలో అర్హులైన దరఖాస్తులను ఎంపిక చేసి మొదటి విడత ప్రభుత్వం మంజూరు చేసే నాలుగున్నర లక్షల ఇండ్ల క్రింద ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా పేదలు ప్రస్తుతం నివసించే గుడిసె, షెడ్డు, టార్పాలిన్ కవర్ ఇళ్లు ఫోటో తీసుకొని వివరాలు నమోదు చేయడం జరుగుతుందని, యాప్ లో నమోదు చేసిన వివరాల ప్రకారం బహు పేదలను ఎంపిక చేసి మొదటి విడత లబ్ది చేకూరుస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల క్రింద సొంత ఇంటి స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిల స్థాయికి చేరగానే లక్షా పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని, ప్రతి దశలో ఇంటి నిర్మాణ పురోగతి వివరాలు ఇందిరమ్మ ఇండ్ల యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల పథకం నమూనాల నిర్మాణం కోసం మొదట డోర్నకల్ నియోజకవర్గంలోని ఎంపీడీవో కార్యాలయంలో శంకుస్థాపన చేయడం జరిగిందని, కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మరో నమూనా ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశామని అన్నారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 580 ఇందిరమ్మ మోడల్ హౌస్ ఇండ్లు నిర్మిస్తామని అన్నారు. సంక్రాంతి నాటికి కూసుమంచి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ నిర్మాణం పూర్తవుతుందని అన్నారు.

మోడల్ హౌస్ ను పరిశీలించి తక్కువ ధరతో నాణ్యతతో ఇల్లు ఎలా కట్టాలో పేదలు పరిశీలించి వారి స్థలాలలో నిర్మించుకోవాలని మంత్రి సూచించారు. ఇంటిలో నివసించే ప్రజలే నిర్మాణం చేసుకునేలా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, 3 లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల వివరాలు సేకరణ జరిగిందని, డిసెంబర్ చివరి వరకు ప్రతి దరఖాస్తుదారుని వివరాలు సేకరణ పూర్తవుతుందని అన్నారు.

గతంలో దరఖాస్తు చేసుకొనని కుటుంబాలు ఉంటే ప్రజాపాలన సేవా కేంద్రాలలో దరఖాస్తు సమర్పించవచ్చని, గతంలో దరఖాస్తు చేసుకున్న వారు మరణిస్తే, ఆ కుటుంబ సభ్యులు దరఖాస్తు సమర్పించాలని మంత్రి తెలిపారు. వివిధ కారణాలు చూపి ప్రజలకు ఇండ్లు ఎగ్గొట్టే ఉద్దేశం ప్రజా ప్రభుత్వానికి లేదని, రాబోయే 4 సంవత్సరాలలో 20 లక్షల ఇండ్లు తగ్గకుండా నిర్మించాలని ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన సామాగ్రి ఎటువంటి ఇబ్బంది రాకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని మంత్రి తెలిపారు. పేదవాడి చిరకాల కోరిక సొంతింటి కలను నెరవేర్చే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మిస్తున్నందున చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ ద్వారా 3 లక్షల 57 వేల 869 మంది ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్జీలు పెట్టుకున్నారని, 16 శాతం మేర ఈ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తయిందని,

మంత్రి ఆదేశం మేరకు డిసెంబర్ నెలాఖరు వరకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని మంత్రి ఆదేశించారని, క్షేత్రస్థాయిలో వాస్తవిక పరిస్థితులను గమనించి నిరుపేదలైన అర్హులకు మొదటి విడతలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. నెల రోజుల వ్యవధిలో ఇందిరమ్మ ఇండ్ల డెమో యూనిట్ నిర్మాణం పూర్తి చేస్తామని అన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల నమూనా నిర్మాణం దగ్గర మేస్త్రీ లకు వర్క్ షాప్ పెట్టి నాణ్యమైన ఇండ్ల నిర్మాణంపై శిక్షణ అందించేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వర్గాలు, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరికి సొంత ఇళ్ళు ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు నిర్విరామంగా కృషి చేస్తారని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్లు సీతారాములు, హరినాథ బాబు, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మండల ప్రత్యేక అధికారిణి శ్రీలత, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఈఈ వెంకట్ రెడ్డి, కూసుమంచి మండల ఇన్ చార్జ్ తహసీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సుల్ని సద్వినియోగం చేసుకోవాలి

- విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 13 :** గ్రామాల్లో దశాబ్దాలుగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించినం దుకు రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని విశాఖ ఉత్తరం నియోజవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు పిలుపునిచ్చారు. స్థానిక జీవీఎంసీ ఎస్ ఆర్ నగర్ 49 వ వార్డులో శుక్రవారం జరిగిన గ్రామ రెవిన్యూ సదస్సులు ఆయన పాల్గొని రైతుల వద్ద నుంచి అర్జీల స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ రెవిన్యూ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం ఈ సదస్సులను నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసిందన్నారు ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి రెవెన్యూ గ్రామంలో ఈ సదస్సులు నిర్వహిస్తున్నమన్నారు సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా 54వ వార్డు నుండి గజపతి నగర్ గ్రామంలో ఎన్నో ఏళ్ళ నుండి రిజిస్ట్రేషన్ సమస్యతో ఇబ్బంది పడుతున్న గజపతి నగర్ గ్రామ ప్రజల తరపున రెవెన్యూ సదస్సులో ఎం ఆర్ ఓ కు 54 వ వార్డు టిడిపి అధ్యక్షుడు కార్తీక్ (కుట్టా) పార్టీ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో విశాఖ దళిత సంఘాల నాయకుడు జాజి ఓంకార్ పార్టీ శ్రేణులు మహిళలు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా చేపట్టాలి....

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి
- ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో నిబంధనలను పాటించాలి
- ఓటర్ సవరణ జాబితా 2025 పై జిల్లా కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించిన సీఈఓ

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్-13:**ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు పారదర్శకంగా నిర్వహించాలని, ప్రతి దశలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఓటర్ సవరణ జాబితా 2025 పై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.

ఖమ్మం జిల్లాలో ఓటర్ సవరణ జాబితా 2025, వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ జాబితా నమోదుపై జిల్లాలో చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ వివరించారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ జాబితాలో ఉన్న తప్పు ఒప్పులను బాగు చేసేందుకు ఓటర్ సవరణ జాబితా ఒక మంచి అవకాశమని, ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహిస్తే ఓటర్ జాబితా సవరణ విజయవంతంగా పూర్తి చేయగలమని అధికారులకు సూచించారు.

ఓటర్ జాబితా సవరణ 2025 పూర్తి పారదర్శకంగా జరగాలని, ప్రతి కార్యక్రమంలో రాజకీయ పార్టీల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. ఓటరు నమోదు కార్యక్రమానికి సంబంధించి స్పెషల్ క్యాంపెయిన్ వివరాలను ఆయన ఆరా తీశారు. ఓటర్ జాబితా నుంచి ఒక ఓటు తీసే సమయంలో ఎందుకు తీసేస్తున్నామో స్పష్టమైన సమాచారం, కారణాలు మనకు ఉండాలని అన్నారు.

డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేసిన తర్వాత నూతనంగా ఎంతమంది ఓటర్లు నమోదు అవుతున్నారు వంటి వివరాలను తెలుసుకున్నారు. ఓటర్ జాబితాలో నూతనంగా నమోదవుతున్న వారి వివరాలను ర్యాండంగా చెక్ చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ప్రతి అభ్యంతరాలు, క్లెయిమ్ పూర్తి స్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ చేసి, ఎక్కడైనా నూతనంగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందా, పేర్లు మార్చాల్సిన పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాల పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సంప్రదించి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఒకటే అడ్రెస్ లో వంద మంది ఓటర్లు ఉండటం వంటి కేసులను నిశితంగా పరిశీలించాలని అన్నారు.

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ కి సంబంధించి వచ్చిన ప్రతి క్లెయిమ్, అభ్యంతరం నిబంధన ప్రకారం పరిష్కరించి ఓటర్ జాబితా పక్కాగా తయారు చేయాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 12 లక్షల 27 వేల 230 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా తయారు చేశామని, జిల్లాలో జనాభా ఓటర్ల నిష్పత్తి 693, మహిళలు పురుషుల నిష్పత్తి 1075 గా ఉందని, జిల్లాలో నూతనంగా ఐదు పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించామని కలెక్టర్ తెలిపారు.

ఖమ్మం జిల్లాలో మొత్తం 27 వేల 287 మంది దివ్యాంగ ఓటర్లు ఉన్నారని, నవంబర్ లో నిర్వహించిన స్పెషల్ క్యాంపెయిన్ రోజులలో జిల్లాలో మొత్తం 1181 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై వచ్చిన 21 వేల 277 దరఖాస్తులలో ఇప్పటివరకు 18 వేల 97 పరిష్కరించామని కలెక్టర్ తెలిపారు.

ఉమ్మడి వరంగల్ ఖమ్మం నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ స్థానానికి సంబంధించి డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల జాబితా నవంబర్ 23న ప్రకటించామని, జిల్లాలో ఇప్పటివరకు 4605 నూతన ఓటర్ల నమోదు దరఖాస్తులు వచ్చాయని , వీటిలో 3899 ఆమోదించి, 542 తిరస్కరించామని, 163 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిష్కరించి డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, రెవెన్యూ డివిజన్ అధికారులు, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి.

- సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి ఉపాధ్యక్షుడు ఏ ఎన్ ఎస్ డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 13,**
అప్పట్లో పిసిసి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డి వరంగల్ సభ సాక్షిగా సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చారు. కానీ అధికారం వచ్చాక హామీలను గాలికి వదిలేశారు. 2019 సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మినిమం టైం స్కేలు వర్తింప చేయాలని, అలాగే మహిళలకు సాధారణ ఉద్యోగులుగా 180 రోజులు ప్రసూతి సెలవులు ఇవ్వాలని వారిని గుర్తించి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి రెగ్యులర్ చేయాలని, అలాగే మీకు సపోర్ట్ గా ఉంటామని మీ నిరావదిక దిక్షకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను సేవాలాల్ సేన రాష్ట్ర విద్యార్థి ఉపాధ్యక్షుడు ఏ ఎన్ ఎస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు గూగులోత్ బద్రు నాయక్, సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, సేవాలాల్ సేన జిల్లా సలహాదారు బాదావత్ బిచ్చు నాయక్ (మాజీ సర్పంచ్ ), నునవత్ రాజా,వీరేందర్ నాయక్ పాల్గొన్నారు.

## పేదలకు ఇందిరమ్మ గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలి.

- రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**
తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్క గృహాల మంజూరులో అధికారులు సర్వేను వేగవంతం చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.

శుక్రవారం పాల్వంచలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎఫ్ బి డి ఓ నారాయణ ను కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కలిసి ఇందిరమ్మ గృహాలు, ఇందిరమ్మ కమిటీ లపై చర్చించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారాల్లో పేదలకు రూపాయలు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి ఇచ్చిన హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, వై వెంకటేశ్వర్లు, ధర్మసోత్ ఉపేందర్, డిష్ నాగేశ్వరరావు, శ్రీలత రెడ్డి, అరుణ రెడ్డి, భూక్యా ప్రసాద్, నూనావత్ దేవా, గుగులోత్ శంకర్‌లి, తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి చేయూతగా ముఖ్యమంత్రి సహాయనిధి.

- ఎమ్మెల్యే చొరవతో కుటుంబానికి ఊహించని రీతిలో ఆర్థిక సహాయం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**
చర్ల మండల పరిధిలోని గోగుబాక గ్రామని వాసి, ఆత్మీయులు బుజ్జిబాబుకి గతకొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని సీఎం సహాయనిధికి దరఖాస్తు చేయగా మొదటి విడతలో 2.50 లక్షలు మంజూరు కాగా,ఆ డబ్బులు వైద్యానికి ఎటూ సరిపడకపోవడం తో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఎమ్మెల్యేని ఆశ్రయించి, విన్నవించుకోగా ప్రత్యేకంగా చొరవచూపి సీఎం కార్యాలయం అధికార యంత్రాంగం ద్వారా మరో రూ?? 2.50 లక్షలను ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ, విజ్ఞప్తి మేరకు మంజూరు చేయించి ఆ కుటుంబాని కి తోడుగా-తోడ్పాటు కల్పించిన నేపథ్యంలో శాసనసభ్యులు తెల్లం వెంకటరావుకి ఆ గ్రామ పెద్దలందరి సమక్షంలో ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసిన బాధిత కుటుంబ సభ్యులు స్థానికులు.

ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ అధికారులు, గ్రామపెద్దలు, మండల నాయకులు కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- డిసెంబర్ 15, 16న రెండు సెషన్స్ లలో గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ
- పరీక్ష సమయం ముగిసే వరకు హాల్ విడిచి ఎవరూ బయటికి వెళ్ళవద్దు
- గ్రూప్ 2 పరీక్షల నిర్వహణపై సి.ఎస్., అబ్జర్వర్ లు, సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ 13:**
జిల్లాలో పారదర్శకంగా గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి గ్రూప్ -2 పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, షెడ్యూల్ ప్రకారం డిసెంబర్ 15, 16 తేదీలలో ఉదయం 10.00 గంటల నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3.00 గంటల నుంచి 5.30 వరకు రెండు సెషన్ లలో గ్రూప్ 2 పరీక్షలు సజావుగా జరిపేందుకు ఏర్పాట్లు పక్కాగా జరగాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.
ఖమ్మం జిల్లాలో 28 వేల 101 మంది అభ్యర్థులు గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా మొత్తం 85 పరీక్ష కేంద్రాలు సిద్ధం చేశామని అన్నారు. పరీక్ష రోజు ఉదయం ఓఎంఆర్ షీట్, ప్రశ్నా పత్రాలు వచ్చిన తర్వాత వాటిని కెమెరా సమక్షంలో తెరవాలని, ఓఎంఆర్ షీట్, ప్రశ్నాపత్రాలు చెక్ చేసుకోవాలని అన్నారు. ప్రతి రూమ్ లో 24 మంది అభ్యర్థులు ఉంటారని, ప్రతి రూమ్ కు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను ఆ రూమ్ లకు సకాలంలో అందజేయాలని, ప్రశ్నాపత్రాలను పరీక్ష హాల్లో మాత్రమే ఓపెన్ చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రూప్ 2 పరీక్షల ప్రశ్నాపత్రాలు, ఓఎంఆర్ షీట్లు రిసీవ్ చేసుకొని ప్రతి హాల్ కు అందించేందుకు ఫ్లోర్ ఇంచార్జి లను నియమించామని అన్నారు.
ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్ లను పబ్లిక్ సర్వీస్ కమీషన్ తయారు చేసిందని, పరీక్షలకు అభ్యర్థి రాకపోయినా సంబంధిత అభ్యర్థి బెంచ్ పై ఓఎంఆర్ షీట్ పెట్టాలని అన్నారు. పరీక్ష సమయానికి ఐదు నిమిషాల ముందు ప్రశ్నాపత్రాలు అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో ప్రతి అరగంటకు బెల్ మోగెలా చీఫ్ సూపరింటెండెంట్ చర్యలు తీసుకోవాలని అన్నారు.
పరీక్ష హాల్ లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులు ప్రవేశించడానికి వీలు లేదని అన్నారు. పరీక్షా కేంద్రం కాంపౌండ్ వాల్ దగ్గర కిటికీలు, చెట్లు ఏవైనా ఉన్నాయా పరిశీలించాలని , ఎట్టి పరిస్థితులలో ఎటువంటి అవకతవకలకు ఆస్కారం ఉండకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పరీక్షా సమయంలో ఎవరు బయటకి వెళ్లడానికి వీలు లేదని అన్నారు.
అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వచ్చే సమయంలో చెక్ చేసేందుకు అవసరమైన స్టాఫ్ ఏర్పాటు చేయాలని, మహిళా అభ్యర్థులను చెక్ చేసేందుకు ప్రైవసీ ఉండే విధంగా ఏర్పాటు చేయాలని, పరీక్షా కేంద్రంలో హాల్ నెంబర్లకు మార్గం తెలిసేలా డైరెక్షన్స్ ఏర్పాటు చేయాలని అన్నారు.
ప్రశ్న పత్రాలను భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ వద్ద అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఒకరోజు ముందు పరీక్ష కేంద్రం పరిసరాలను చీఫ్ ఇన్విజిలేటర్ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షా కేంద్రాల గేటు వద్ద ఒక గడియారం ఏర్పాటు చేయాలని అన్నారు.
పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులను ఉదయం సెషన్ లో 8-30 నుంచి, మధ్యాహ్నం సెషన్ లో 1-30 నుంచి అనుమతించడం జరుగుతుందని, పరీక్ష కేంద్రాల గేటు ఉదయం 9-30 గంటలకు, మధ్యాహ్నం 2-30 గంటలకు మూసి వేస్తామని, దీని తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎవరిని అనుమతించడం జరగదని, ఈ అంశాన్ని అభ్యర్థులకు చేరేలా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.
పరీక్షా కేంద్రాలను అభ్యర్థులు ఒకరోజు ముందు వెళ్లి చెక్ చేసేలా ప్రచారం చేయాలని, పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు క్యాలిక్యులేటర్, సెల్ఫోన్ పెన్ డ్రైవ్, బ్లూ టూత్ డివైసెస్, జువెలరీ, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ మొదలగు సామాగ్రి తీసుకుని రావడానికి వీల్లేదని, చెప్పులు మాత్రమే వేసుకుని రావాలని షూస్ వేసుకోవద్దని, అభ్యర్థుల బయోమెట్రిక్ వెరిఫై చేయాలని అన్నారు.
ఈ సమావేశంలో రీజినల్ కో ఆర్డినేటర్ లు డా. వి. చిన్నయ్య, డా. జి. రాజ్ కుమార్, డిఆర్వో రాజేశ్వరి, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, పరీక్షా సి.ఎస్. లు, అబ్జర్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పుస్తక పఠన ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం జరగాలి

- ప్రముఖ వైద్యులు డాక్టర్ కూటికుప్పల




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 13 :** ప్రస్తుత కంప్యూటర్ యుగంలో పుస్తక పఠనం పట్ల నిర్లక్ష్యం ఏర్పడుతోందని, ఈ ప్రమాదం నుంచి గట్టెక్కాలంటే పుస్తక పఠనం పట్ల విస్తృత ప్రచారం జరగాలని ప్రముఖ వైద్యులు, పద్మశ్రీ డాక్టర్ కూటికుప్పల సూర్యారావు అభిప్రాయపడ్డారు. అరసం విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో విశాలాంధ్ర విశాఖ 23వ పుస్తక మహోత్సవ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం జరిగిన కవి సమ్మేళనంకు కూటికుప్పల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. సమాజంలోని కవులందురు సామాజిక స్పృహతో మెలిగి వాస్తవ పరిస్థితులను ప్రజానీకానికి అందవేయడానికి ముందుకు రావాలని ఆకాంక్షించారు.
ఆత్మీయ అతిగా డాక్టర్. మాటూరి శ్రీనివాసు రావు. కవులు ఎస్ హనుమంతరావు అడపా రామకృష్ణ. , రత్నరాజు, ఫ్రాన్సిస్, బి. కూర్మారావు.. బి. రాధారాణి. సత్యవాద సోదరీమణులు. కేవీస్. మూర్తి. స్వర్ణ శైలజ. బసు పోతన. బేమేశ్వరావు. పర మేశ్వరావు తదితరులు కవులు పాల్గొని వారి కవితలు చదివారు. .అనంతరం కవులందరిని కూటికుప్పల ఘనంగా సన్మానించారు. సభకు అరసం జిల్లా కార్యదర్శి ఉప్పల అప్పలరాజుఅధ్యక్షత వహించగా బండి సత్యనారాయణ సారధ్యం వహించారు. అంగరవెంకటకృష్ణారావు కథాకృష్ణం కతలసంపుటిని కవులందరికీ అందజేసారు వారిపుత్రిక కేవిరమణి.

## తాళ్లూరి పంచాక్షరయ్య ను కలిసిన ఎమ్మెల్సీ తాతా మధు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**
తాళ్లూరి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాళ్లూరి పంచాక్షరయ్య ను ఎమ్మెల్సీ తాతా మధు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరవెండి లోని పంచాక్షరయ్య నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తాజా రాజకీయ పరిస్థితులపై ఇరువురు కొద్దిసేపు మాట్లాడుకున్నారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి ట్రస్ట్ డైరెక్టర్ వల్లూరిపల్లి వంశీకృష్ణ, బూర్గంపాడు సొసైటీ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, జలగం జగదీష్, కామిరెడ్డి రామకొండా రెడ్డి, తాళ్లూరి శ్రీ హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 13,** విద్యాశాఖ సమగ్ర శిక్ష అభియాన్ లో విధులు నిర్వర్తిస్తున్నటువంటి కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేయాలని వారికి సమాన వేతనం కల్పించాలని ప్రగతిశీల యువజన సంఘం ( పి. వై. యల్) పి. వై యల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ డిమాండ్ చేశారు. ఈసందర్భంగా టేకులపల్లి లో జరిగిన సమావేశం లో ఆయనమాట్లాడుతూ విద్యాశాఖలో అంకితభావంతో పనిచేసినటువంటి సమగ్ర శిక్ష ఉద్యోగులు కనీస ఉద్యోగ భద్రత లేకుండా సమాన వేతనం లేకుండా ఎన్నో రకాల సమస్యల తోటి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నా కూడా ఈ ప్రభుత్వనికి అర్థం కావడం లేదా అని ప్రభుత్వం పై ఆవేదన వ్యక్తం చేశారు. విద్య రంగంలో సమగ్ర శిక్ష అభియాన్ కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల కు ప్రగతిశీల యువజన సంఘం మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు భూక్య లక్ష్మణ్, తోటకూరి సతీష్ పాల్గొన్నారు

## ఎమ్ ఎస్ ఎం ఇ యూనిట్ ద్వారా సబ్సిడీ పై రుణాలు పొంది చిన్న తరహా పరిశ్రమలు రూపొందించు కోవాలి.



**ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,**
ఎమ్ ఎస్ ఎం ఇ యూనిట్ ద్వారా సబ్సిడీ పై రుణాలు పొంది చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పుకున్న లబ్ధిదారులు మార్కెట్కు అనుగుణంగా వెసులుబాటు కల్పించుకొని తయారు చేసిన సామానులు అమ్మకాలు జరిపి ఆర్థికంగా లబ్ధి పొందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.
శుక్రవారం ఐటిడిఎస్ సమావేశం మందిరంలో ఎం ఎస్ ఎం ఈ యూనిట్ ద్వారా చిన్న తరహా పరిశ్రమలు నడుపుకుంటున్న లబ్ధిదారుల తో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ పరిశ్రమ కొరకు సబ్సిడీపై రుణం పొందారో ఆ యూనిట్ పైనే ప్రత్యేక శ్రద్ధ చూపి తప్పని సరిగా నడిపించు కోవాలని అన్నారు. ప్రతి ఎం ఎస్ ఎం ఈ యూనిట్లు గ్రౌండింగ్ కావలసినవి, రౌండింగ్ అయినవి, వాటిలోని సామాన్లకు బ్రాండింగ్ నిర్వహించడం, రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం, మార్కెటింగ్ చేయించడం వంటి పనులకు ఐటిడిఏ సహకారం అందిస్తుందని అన్నారు. సంబంధిత యూనిట్ సభ్యులు తయారు చేసే వస్తువులను లోకల్ మార్కెట్ వెసులుబాటు కల్పించు కోవాలని, అన్ని సీజన్లో దొరికే ముడి సరుకులను కొనుగోలు చేసుకోవాలని, అత్యధిక లాభాలు పొంది పదిమందికి ఉపాధి కల్పించినప్పుడే తప్పని సరిగా ఆ ఆ యూనిట్ లు సక్రమంగా పనిచేస్తాయని, అలాగే హ్యాండ్ క్రాఫ్ట్ సంబంధించిన వస్తువులు తక్కువ రేటుకు సంబంధించినవి తయారు చేయాలని, ఎక్కువ శాతం మార్కెట్లో అమ్మకాలు అయ్యే విధంగా మంచి డిజైన్లు తయారు చేయాలని అన్నారు. అశ్వాపురం లోని దాల్ యూనిట్, దుమ్ముగూడెం లోని చిక్కి యూనిట్, భద్రాచలంలోని న్యూట్రి బాస్కెట్ యూనిట్ సభ్యులు నిర్వహణ పట్ల చాలా ఆజాగ్రత్తగా వ్యవహరిస్తున్నారని, యూనిటీ సభ్యులు అందరూ సమన్వయంతో ఉండి చర్చించుకొని యూనిట్ ను అక్రమంగా నడుపుకుంటానని హామీ ఇస్తే ఐటీడీఏ ద్వారా ఐదు లక్షల రూపాయలు రుణ సదుపాయం కల్పిస్తానని, హ్యాండీ క్రాఫ్ట్ యూనిట్ కి సంబంధించిన వస్తువులు మ్యూజియం కు వచ్చే టూరిస్టులకు అమ్మకాలు జరుపుకోవడానికి అలాగే బాగా ప్రాచుర్యం పొందడానికి ఆన్లైన్ ద్వారా బుకింగ్స్ సౌకర్యం కల్పించే విధంగా చూసుకోవాలని అన్నారు. త్వరలో ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియం ప్రారంభిస్తున్నందున వచ్చే టూరిస్టుల కు ప్రత్యేకమైన తినుబండారాల స్టాల్స్, ఆదివాసి వంటకాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాల్స్ మరియు నాయక్ పో, కోయ కల్చర్ కి సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తామని సరసమైన ధరలకు వస్తువులు అమ్ముకొని ఆర్థికంగా లబ్ధి పొంది జీవనోపాధి పెంపొందించుకోవాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎఫ్ డి ఓ ఉదయ్ కుమార్, జేడీఎం హరికృష్ణ మరియు వివిధ మండలాల నుంచి వచ్చిన ఎం ఎస్ ఎం ఈ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ లోక్ అదాలత్

- లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి.
- జిల్లా ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, బి.రామారావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 13,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. రామారావు శు క్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు. యాక్సిడెంట్ కేసులు, సివిల్ కేసులు, చీటింగ్ కేసులు, చిట్ ఫన్డ్ కేసులు,భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు , బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు, కొట్టుకున్న కేసులు, సైబర్ క్రైమ్ కేసులు ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# తిరుగులేని శక్తిగా ఎమ్మెల్యే మేఘారెడ్డి...

**వనపర్తి నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో,సీఎం దీవెనలతో ప్రాంతం అభివృద్ధి...**
**ఆశీర్వదించిన ప్రజల రుణం తీర్చుకుంటున్న టిఎంఆర్**
**ఏడాది పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**
**మందడి చిరంజీవి ప్రత్యేక కథనం**

**పెబ్బేరు డిసెంబర్13 (సి కే న్యూస్)** ప్రజలు తమ ఓటు హక్కు ద్వారా ఆశీర్వదిస్తే వారి రుణాన్ని తీర్చుకోవడం వదిలేసి కక్ష సాధింపులకు పాల్పడిన పాలకులను గత ప్రభుత్వంలో చూశాం.. కానీ నేడు ప్రజా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు ప్రజల రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. అందులో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించారు. గడిచిన ఏడాదిలో పాలనను చూస్తే ఆ అవకాశాన్ని ఆయన అందిపుచ్చుకుంటున్నారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ప్రజల నుంచి మాటలు వినిపిస్తున్నాయి.. నియోజకవర్గంలో ఎవరికి కష్టం వచ్చినా పార్టీలకతీతంగా వారు పని చేస్తున్నారు. ప్రజలకు అండగా ఉంటున్నారు. అనారోగ్యంతో ఆపదలో ఉన్నవారికి తక్షణమే ఎల్ఓసిలు మంజూరు చేపిస్తూ వారికి నేను ఉన్నాను అంటూ ధైర్యం ఇస్తున్నారు. మరోవైపు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అంటూ చెక్కులు, ప్రభుత్వం నుండి మంజూరైన కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేస్తున్నారు. ఎవరైనా చనిపోతే మేఘన భరోసా కింద 5000 ఆర్థిక సాయం అందిస్తున్నారు.
నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకుబి
ప్రభుత్వం నుంచి మంజూరయ్యే సంక్షేమాలు పంపిణీ చేయడమే కాకుండా ఆయన నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటున్నారు. ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నడిపిస్తున్నారని చెప్పవచ్చు. గత పాలకులు పదేళ్లు ఉన్నా గాని వనపర్తి నియోజకవర్గంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేయడమే వారి పనిగా పెట్టుకుని నియోజకవర్గ అభివృద్ధి పట్టించుకోలేదని ప్రజల నుంచి అభిప్రాయం వ్యక్తం అవుతుంది. కేవలం ఏడదీపాలనలోనే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో నియోజకవర్గ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికను రూపొందించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో రోడ్ల కోసం రూ.35 కోట్లు మంజూరు చేసి టెండర్లు పూర్తి చేశారు. పెబ్బేరును నూతన రెవెన్యూ డివిజన్ చేసి.. జిల్లా కేంద్రంలో ఒక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, పెబ్బేరులో 30 పడకల ఆస్పత్రిని నిర్మించబోతున్నామని చెప్పారు. జేఎన్టీయూ శాశ్వత భవనం కోసం రూ.100 కోట్లతో ప్రతిపాదనలు ఉన్నాయని,మరో సీఐ సర్కిల్ కు తీసుకువస్తున్నామని, వీరాయిపల్లి వేరుశనగ పరిశోధన కేంద్రం కోసం ఎంపీ ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలు పెట్టారు. అంతే కాదు నియోజకవర్గంలో ఉంటూ ప్రజాసేవకు



పరిమితమయ్యారు. ఇక రాబోయే రోజుల్లో రిజర్వేషన్లు మారితే తప్ప నియోజకవర్గంలో తిరుగులేని శక్తిగా వారు మారుతారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో మండలాలలో ఆయన పర్యటిస్తూ అక్కడి సమస్యలను పరిష్కరిస్తున్నారు. దీనితో ప్రజలకు మరింత దగ్గర అయ్యారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు

